# కడదాకా ప్రజల కోసమే పని చేస్తా

## సూర్యాపేటను ప్రధాన నగరాల సరసన నిలుపుతా

- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు డిసైడ్ అయ్యారు
- సూర్యాపేటలో బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్.. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 సీట్లలో గెలుపు
- 2014 మాదిరిగా ఈ సారి ప్రత్యేక మ్యానిఫెస్టో
- ప్రతి పక్షాలతో ప్రజలకు కష్టాలు, చీకట్లు
- నమస్తే తెలంగాణతో బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఇంటర్వ్యూ Interview

సూర్యాపేట, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : విద్యార్థి దశ నుంచి ఉద్యమాలు చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అదే పంథాలో అభివృద్ధిని సైతం ఉద్యమంలా చేపడుతున్నట్లు చెప్పారు. వాస్తవానికి చదువుకునేటప్పుడు తాను వేరే మార్గాన్ని ఎంచుకోవాలనుకున్నప్పటికీ బతుకుదెరువు కోసం లాయర్ వృత్తి చేపట్టినట్లు వెల్లడించారు. పరిస్థితుల ప్రభావంతో తెలంగాణ ఉద్యమం వైపు మళ్లినట్లు చెప్పారు. 14 ఏండ్ల పాటు ఉద్యమంలో కేసీఆర్ వెంట ఉండడంతో జీవితం అంటే ఏంటో ? సమాజానికి తనవంతు ఏం చేయాలనేది నేర్చుకుని ఆయన అడుగు జాడల్లోనే నడుస్తూ వస్తున్నట్లు.. ప్రాణాలు పోయేంత వరకు ప్రజల కోసమే పని చేయనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో సూర్యాపేటను అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు వివరించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా సూర్యాపేటకు కావాల్సినవి, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతిదీ సాధించి తీరినట్లు తెలిపారు. ఇప్పటికే కేసీఆర్ మరోమారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు డిసైడ్ అయ్యారని సూర్యాపేటలో హ్యాట్రిక్ విజయంతో పాటు ఉమ్మడి జిల్లాలోని 12కు 12 స్థానాలు బీఆర్ఎస్ గెలవబోతోందని స్పష్టం చేశారు. పలు అంశాలపై మంత్రి నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ అభిప్రాయాలు పంచుకున్నారు.

**నమస్తే : 2014లో ప్రత్యేక మ్యానిఫెస్టో అన్నారు ఏంటి?**

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** 2014 ఎన్నికల్లో సూర్యాపేటకు వెనువెంటనే స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తానని చెప్పి ఉదయ సముద్రం నుంచి మూసీకి కృష్ణా జలాలను తెచ్చి సూర్యాపేటకు సరఫరా చేయించాను. పట్టణంలో పేరుకు రెండు, మూడు పార్కులు ఉన్నా ఆనవాళ్లు లేనందున వాటితో పాటు పార్కులు ఏర్పాటు చేస్తానని చెప్పి నేడు దాదాపు 50కి పైనే పార్కులు ఏర్పాటు చేశాను. అన్నింటికన్నా ప్రధానమైనది శాంతి భద్రతలు, అక్రమ వసూళ్లు చేసే వారి ఆటకట్టిస్తానని హామీ ఇవ్వగా తొమ్మిదేళ్లుగా ఒక్కటంటే ఒక్క బెదిరింపులు లేకుండా సూర్యాపేట ప్రశాంతంగా ఉన్నది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మినీ ట్యాంక్‌బండ్‌లను కూడా ఆనాడే హామీ ఇవ్వగా నేడు అవి ఎలా ఉన్నాయో ప్రజలకు తెలుసు. ఇలా అనేకం చేశా ను. అందుకే ప్రజలు మళ్లీ 2017లో గెలిపించారు.

**నమస్తే : ప్రతిపక్షాలను ఎలా ఎదుర్కొంటారు ?**

**నమస్తే : కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై మీ స్పందన ?**

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** కాంగ్రెస్ అంటేనే అబద్దాల్లో నంబర్ వన్ అని ప్రజలకు తెలుసు. వాస్తవానికి తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ చేసిన దాంట్లో యాభై శాతాన్ని గత ఐదు దశాబ్దాల్లో చేసి ఉంటే ఆ పార్టీకి అంతో ఇంతో ప్రజాదరణ ఉండేది. కానీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ గంగిరెద్దుల మేళంలా వచ్చి నమ్మలేని హామీలు గుప్పించడం, తర్వాత గాలికి వదిలేయడంతో నేడు ఆ పార్టీ దీనస్థితికి చేరుకున్నది. ఇక ఆరు గ్యారంటీలంటారా.. అసలు కాంగ్రెస్‌కే వారంటీ లేదు. ఇక ఆరు గ్యారంటీలు ఏంటి? నేడు కర్ణాటకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్, నీళ్లు, ఎరువులతో పాటు అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాలే కాంగ్రెస్ పాలనకు నిదర్శనం. అంతే కాదు. తెలంగాణలో 24 గంటల కరెంట్‌ను 3 గంటలు చేస్తామని పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్, ప్రజలు కట్టే ట్యాక్స్‌లతో రైతు బంధు ఎందుకని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని భట్టి విక్రమార్క లాంటి వారు అంటుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారు. అలాంటి కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించడం లేదు.



**నమస్తే : సూర్యాపేటలో మీకు పోటీ ఎవరు ?**

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** అభివృద్ధికి, అరాచక శక్తులకు మధ్య జరుగుతున్న ఈ పోటీలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అంతో ఇంతో మచ్చుకు కనిపిస్తుండగా బీజేపీ ఇతర పార్టీలు నామమాత్రంగా కూడా లేవు. డబ్బు, మద్యంతో పాటు భయానక వాతావరణం సృష్టిస్తూ గెలువాలని కొందరు, మతం, కులం పేరిట కుట్ర రాజకీయాలకు పాల్పడే వారి ఎత్తులు, జిత్తులు ప్రజల చేతిలో చిత్తుకాక తప్పదు. ప్రజాబలంతో నంబర్ వన్ స్థానంలో ఉన్న బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడం ఎవరి తరం కాదు. బీఆర్ఎస్ గెలుపంటే వంద శాతం ప్రజలు గెలువడమే. సూర్యాపేటలో నాకు పోటీ లేదు.

**నమస్తే : ఈ సారి ప్రత్యేకత ఏంటి ? సొంత మ్యానిఫెస్టో ఎంటి?**

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** పార్టీ పరంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన మ్యానిఫెస్టోకు అదనంగా సూర్యాపేటలో ప్రత్యేక మ్యానిఫెస్టో ఇచ్చి అమలు చేయాలనుకున్నాను. ఇటీవల జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ నోటి వెంట సదరు హామీల అమలుకు గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిన విషయం తెలిసిందే. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 15 వేల మందికి ఉపాధిని కల్పించేలా ఐటీ టవర్లు, డ్రై పోర్టు, పారిశ్రామిక వాడతో పాటు మూసీ, ఫణిగిరి, ఉండ్రుగొండ, పెద్దగట్టు, నాగులపాటి అన్నారం, పిల్లలమర్రి తదితర ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాను. ఇప్పటికే రెండు చెరువులు మినీ ట్యాంక్ బండ్లుగా మారగా మరో ప్రక్కన ఉన్న నల్ల చెరువును కూడా అభివృద్ధి చేసి నెక్లెస్ రోడ్డుగా మార్చుతా.

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** అసలు ప్రతిపక్షాలను ఎదుర్కోవడం ఏంటి ? వారు గతంలో సాధించింది శూన్యం. ఇప్పుడు చేస్తామనేది అబద్దం. అందుకే ప్రజలు వారిని అస్సలు నమ్మే పరిస్థితి లేదు. ఎందుకంటే 2014కు ముందు దేశంలో, రాష్ట్రంలో 50 ఏండ్ల పాటు పాలించింది వారే. అయినా ప్రజల కష్టాలను కనీసం పట్టించుకోలేదు. కానీ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం ఏంటో రుచి చూపించి కరువు కాటకాలను దూరం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన పనులను ప్రజలకు వివరిస్తున్నాం. చేసిన పనులతో పాటు చేయబోయే పనులనే ప్రత్యేకంగా ప్రజలకు చెబుతున్నాము. అందుకే ప్రతిపక్షాలను వరుసగా రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టిండ్రు. చెప్పిన దానికంటే ఎక్కువే అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనే ఈసారి కూడా గెలిపించి హ్యాట్రిక్ విజయం కట్టబెట్టి ప్రతిపక్షాలకు ప్రజలు చుక్కలు చూపడం ఖాయం.

**నమస్తే : ఈసారి గెలుపుపై ధీమా ఏంటి ?**

**మంత్రి జగదీశ్‌రెడ్డి :** సూర్యాపేటలో ఎటు వెళ్లినా మెడికల్ కళాశాల, ట్యాంక్‌బండ్, మహాప్రస్థానం, కలెక్టరేట్, డీపీఓ లాంటి ప్రభుత్వ భవనాలు, పార్కులు, విశాలమైన జంక్షన్లు మొత్తం మీద అనేక భవనాలు పట్టణానికి నలుదిక్కులా ఉండి ఐకాన్‌లను తలపించే రీతిన ప్రజల ఎదుట సాక్షాత్కరిస్తున్నాయి. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు. పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లింది. గతంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అనేకం అమలు చేశాం. ఈసారి మ్యానిఫెస్టోను ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ఇదే తమ గెలుపునకు ధీమా.

---

# కాళేశ్వరం జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేశాం

- హత్యలు, అరాచకాలను రూపుమాపం
- పంటల సాగు విస్తీర్ణంతో ఉపాధి పెరిగింది
- ఉద్యమ నాయకుడిగా ప్రతి సమస్యా తెలుసు
- మరోసారి అవకాశం ఇస్తే శాలిగౌరారం మండలానికి అయిటిపాముల లిఫ్ట్ ద్వారా సాగునీరు
- బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

ఇంటర్వ్యూ Interview

తిరుమలగిరి, నవంబర్ 27 :

**నమస్తే : కిశోర్‌గారు మీరు ఎమ్మెల్యే కాకముందు తుంగతుర్తిలో ఎలాంటి పరిస్థితులు ఉండేవి?**

**ఎమ్మెల్యే కిశోర్ :** ఒకప్పుడు తుంగతుర్తి నియోజక వర్గం కక్షలు, గొడవలు, రక్తపాతాలకు నిలయంగా ఉండేది. నాడు ఇక్కడ ప్రజల బాధలు పట్టించుకున్న నాథుడు లేడు. కరువు ప్రాంతానికి నీళ్లు తీసుకువచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేయాలన్న సోయి చూపిన లీడర్ ఒక్కరూ కూడా లేకుండే. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలమైన తుంగతుర్తి పచ్చని మాగాణిగా మారింది. అభివృద్ధికి దూరంగా ఉన్న తుంగతుర్తి ప్రజలను అన్ని రంగాల్లో మందుండేలా ఎమ్మెల్యేగా నా బాధ్యతలను నిర్వర్తించాను. భవిష్యత్‌లో కూడా ఇదే బాధ్యతను కొనసాగిస్తాను.

**నమస్తే : మీరు తొలిసారి ఎమ్మెల్యే కాగానే తుంగతుర్తి ప్రజలకు ఏమి చేయాలను కున్నారు?**

**ఎమ్మెల్యే కిశోర్ :** నేనే తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేటప్పటికి నియోజక వర్గంలో భయానక పరిస్థితులు ఉండేవి. అభివృద్ధి మాటే లేదు. ఉపాధికి అవకాశం లేదు. సాగుకు నీళ్లు లేవు. పంట దిగుబడి అంతంత మాత్రమే. ఆస్పత్రుల్లో వసతులు లేవు. పాఠశాలలకు సౌకర్యాలు లేవు. రోడ్లు అసలే లేవు. అంతకు మించి శాంతి భద్రతల సమస్య తీవ్రంగా ఉండేది. దాంతో రెండు నెలలు నియోజక వర్గం మొత్తం పర్యటించి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశా. కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి నీళ్లు తెచ్చి కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు నీటిని అందించా. పచ్చని పంటల నియోజక వర్గం తుంగతుర్తిని తీర్చిదిద్దానని సగర్వంగా తెలుపుతున్నాను. కాళేశ్వరం జలాలతో సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలకు వ్యవసాయానికి పుష్కలంగా నీళ్లు అందుతున్నాయి.

**నమస్తే : ఉద్యమ కాలం నాటి అనుభవాలు చెబుతారా ?**



**ఎమ్మెల్యే కిశోర్ :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితిలో క్రియాశీలకంగా ఉన్నా. విద్యార్థిగా, యువకుడిగా ఉద్యమాల్లో ప్రధాన పాత్ర పోషించాను. 2001లో డిగ్రీ విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే స్వరాష్ట్ర సాధన కోసం సాగిన ప్రతి ఉద్యమంలో భాగస్వామిగా ఉన్నాను. 2004 నుంచి 2014 వరకు కేసీఆర్, కేటీఆర్‌తో కలిసి నడిచాను. నాడు ఏర్పాటైన విద్యార్థి జేఏసీ అన్ని బాధ్యతలను భుజాన వేసుకుని జేఏసీకి కన్వీనర్‌గా వ్యవహరించా. విద్యార్థి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడేలా పోరాట కార్యచరణలో కార్యోన్ముఖుడిని అయ్యాను. విద్యార్థి ఉద్యమ బలోపేతం, సమైక్యాంధ్ర పాలనకు వ్యతిరేకంగా పోడాడినందుకు నాపై దాదాపు 172 పోలీస్ కేసులు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి రెండు, మూడు నెలలు జైలులో ఉన్నా. కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు నడిచాను.

**నమస్తే : మీకు ఎమ్మెల్యేగా అవకాశం ఎలా వచ్చింది ?**

**ఎమ్మెల్యే కిశోర్ :** 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత యావత్ తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే ప్రజల సోయున్నవాళ్లు, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపేవాళ్లు ఎమ్మెల్యేలు అయితే సాధ్యమౌతుందని కేసీఆర్ భావించి 2014లో తుంగతుర్తి నుంచి నాకు బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. కేసీఆర్ ఆశీస్సులు, కేటీఆర్ అడుగుజాడల్లో, జగదీశ్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి ప్రజలు నన్ను మొదటి సారి దీవించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు.

**నమస్తే : శాలిగౌరారం, మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు ఇంకా నీళ్లు అందడం లేదు కదా ?**

**ఎమ్మెల్యే కిశోర్ :** మిగతా మండలాలకు కూడా సాగునీరు అందించాలనే ధృఢ సంకల్పంతో ఆసీఫ్‌నగర్ కాల్వ నుంచి అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా శాలిగౌరారం మండలానికి సాగు నీరు తీసుకువస్తా. బునాదిగాని కాల్వ నుంచి మూసీ నది జలాలను అడ్డగూడూరు మండలానికి తీసుకురావాల్సి ఉన్నప్పటికీ, మూసీ జలాలను తరలించే అనుకూల పరిస్థితులు లేక బునాదిగాని కాల్వకు బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా నీటిని తరలించేందుకు పనులు జరుగుతున్నాయి.

**నమస్తే : నియోజక వర్గంలో వైద్య రంగంపై మీ కృషి ఏమిటి ?**

**ఎమ్మెల్యే కిశోర్ :** కొత్త ఆరోగ్య సబ్ సెంటర్ల ఏర్పాటు, తుంగతుర్తిలో 100 పడకల దవాఖానను మంజూ రు చేయించడం జరిగింది. దాంతో పాటు ఆస్పత్రిలో ఆధునీకరణ పనులు చేయించా. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపా.

**నమస్తే : నేడు నియోజక వర్గంలో పరిస్థితులు ఏలా ఉన్నాయి?**

**ఎమ్మెల్యే కిశోర్ :** ప్రస్తుతం తుంగతుర్తి నియోజక వర్గం సస్యశ్యామలంగా మారడంతో ఒకప్పుడు ఊర్లు విడిచి వలస వెళ్లిన వాళ్లు ఊర్లకు తిరిగి వస్తున్నారు. ఇక్కడే ఉపాధి లభిస్తుండడంతో హాయిగా జీవిస్తున్నారు. నేడు నియోజక వర్గంలో కక్షపూరిత రాజకీయాలు, హత్యలు, అరాచకాలు, అక్రమ కేసులు లేవు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారు.

**నమస్తే : నియోజక వర్గానికి కాళేశ్వరం జలాలు వచ్చిన తర్వాత పంట దిగుబడి పెరిగిందా?**

**ఎమ్మెల్యే కిశోర్ :** కాళేశ్వరం జలాలతో సాగు పండుగైౖ.. రైతు బంధుతో సాగు నిండుగై వ్యవసాయ ఆయకట్టు పెరుగడమే కాక పంట దిగుబడి 2014 తర్వాత ఐదు రెట్లు పెరిగింది. 2014లో 41,469 ఎకరాల నుంచి 74,644 మెట్రిక్ టన్నుల పంట దిగుబడి అయ్యేది. ప్రస్తుతం 1,40592 ఎకరాల్లో 3,93,657 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు ఇదే సాక్ష్యం.

**నమస్తే : విద్యారంగ అభివృద్ధికి మీరు ఏం చేశారు ?**

**ఎమ్మెల్యే కిశోర్ :** విద్యాభివృద్ధి కోసం అనేక ప్రభుత్వ విద్యాసంస్థలను నియోజక వర్గానికి తీసుకువచ్చా. వెనుకబడిన తుంగతుర్తి ప్రజలకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటర్ స్థాయి విద్యా అవకాశాలు ఉన్న గురుకుల, మోడల్, కస్తూరిబా గాంధీ విద్యాలయాలను తీసుకువచ్చాను. అడ్డగూడూరు మండలంలో కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ విద్యాలయం, తుంగతుర్తిలో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ గురుకులం, మద్దిరాలలో కస్తూర్బా స్కూల్, మోత్కూర్‌లో కస్తూర్బా, నాగారం మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేశాను.మన ఊరు మన బడి కార్యక్రమం కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టా.

**నమస్తే : చివరగా మీరు ప్రజలను ఏమి కోరుతున్నారు?**

**ఎమ్మెల్యే కిశోర్ :** సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన మార్గదర్శి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నా. సీఎం కేసీఆర్ తెలంగాణ ఆకలిపై యుద్ధం ప్రకటించి సాగును బాగుచేసి పచ్చదనాన్ని పరిచారు. నీటిని కొండలు ఎక్కించి అన్నదాతకు అండగా నిలిచారు. అపర భగీరథుడై ఇంటింటా గంగావతారాన్ని ఆవిష్కరించారు, పింఛన్లు పెంచి మలిసంధ్యకు చేతికర్ర అయ్యారు. కుల వృత్తులను గుండెకు హత్తుకుని దళిత బంధువై సామాజిక సమానత్వ పతాకాన్ని ఎత్తుకుని సగర్వ తెలంగాణగా సీఎం కేసీఆర్ నిలిపారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని రూ.5,641.7 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశా. మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని తుంగతుర్తి నియోజక వర్గం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.